నవభూమి
జిల్లా అనుబంధం
14 డిసెంబర్,2024 శనివారం | పేజీలు:6
www.epaper.navabhoomi.in

## రైతుల సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే
# పరిష్కరించాలి



## జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం డిసెంబర్ 13 నవభూమి** అనంతపురం రైతాంగం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన "అన్నదాతకు అండగా వై.యస్.ఆర్.సి.పీ" ర్యాలీలో వై.యస్.ఆర్.సి.పీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా రాజ్యంగా రూపకర్త డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల తో నివాళులు అర్పించి, ర్యాలీగా కలెక్టరేట్ ను చేరుకున్నారు. అనంతరం రైతు సమస్యలపై జాయింట్ కలెక్టరు కి కు వినతిపత్రం సమర్పించి వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు, ఈ సందర్భంగా చైర్ పర్సన్ గిరిజమ్మా మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతు అలాంటి రైతు కు వెన్నెముక విరిగేలా కూటమి ప్రభుత్వం రైతన్నలకు అన్నదాత సుఖీభవ పథకం క్రింద పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.20,000 ఇస్తామని మొండి చేయి చూపించారని, వరి,వేరుశనగ,మొక్కజొన్న, ఇతర పంటలకు కనీస మద్దతు ధర కలిపించాలేదని, తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని, సూపర్ సిక్స్ హామీలను ఏవి అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించి, కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, వై.యస్.ఆర్.సి.పీ ప్రభుత్వంలో ఉన్నపుడు వ్యవసాయం దండగ అన్న రైతన్నలకు వ్యవసాయం పండగలా చేసారని, ప్రస్తుతం కూడా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమం, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని, రైతుల పక్షాన పోరాటానికి ఎప్పటికి సిద్దంగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు, మాజీ శాసన సభ సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయర్లు, మునిసిపల్ చైర్ పర్సన్లు, జడ్.పి.టి.సి.లు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## సౌరశక్తిని సద్వినియోగం
# చేసుకుందాం




# ఇదో చేతకాని ప్రభుత్వం

- పోలీసుల బందోబస్తు మధ్య జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం
- శ్రీసత్యసాయి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు
- రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్
- పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలెక్టరేట్ ముట్టడి

**అనంతపురం డిసెంబర్ 13 నవభూమి** అన్నదాతకు అండగా నిలవలేని ప్రభుత్వం ఉంటే ఏమి? లేకుంటే ఏమని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. గడిచిన ఆరు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి రైతులకు ఎలాంటి సాయం అందలేదని నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ అధిష్టానం కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చింది. కార్యక్రమంలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని గణేశ్ సర్కిల్ నుంచి వైఎస్సార్‌సీపీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ నేతృత్వంలో జిల్లాలోని వైఎస్సార్‌సీపీ నాయకులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, టీఎన్ దీపిక, ఈరలక్కప్ప, మక్బుల్, కార్యకర్తలు, అభిమానులు, రైతులు కలిసి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది రాకతో గణేశ్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు దారి పొడవునా జనసందోహం జాతరను తలపించింది. గణేశ్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు కిలోమీటరు ఉన్నప్పటికీ జనాలు భారీగా రావడంతో గంటకు పైగా ర్యాలీ సాగింది. ఒక్కసారిగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్న జనాలు 'సీఎం డౌన్ డౌన్.. సీఎం డౌన్ డౌన్' అంటూ నినాదాలు హోరెత్తించారు. జేసీకి వినతిపత్రం అందజేత వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్‌తో పాటు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి,పార్టీ సమన్వయకర్తలు టీఎన్ దీపిక, ఈరలక్కప్ప, మక్బూల్ మాజీ మంత్రి నర్సేగౌడ, మాజీ ఎమ్మెల్యేలు అత్తార్ చాంద్‌బాషా, అబ్దుల్ ఘని తదితరులు రైతులకు ప్రభుత్వ సాయం అందజేయడంతో పాటు.. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని.. అధికారులు స్పందించి.. ప్రభుత్వ పాలకులకు రైతుల తరఫున వైఎస్సార్‌సీపీ వినతిని తెలియజేయాలని కోరారు. ఈమేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు అందజేశారు.





# రైతుకు లివర్‌లో రాళ్లు

- అత్యంత అరుదైన సమస్య
- దాంతోపాటు.. సన్నబడిన చిన్నపేగు
- కిమ్స్ సవీరా ఆస్పత్రిలో సంక్లిష్ట శస్త్రచికిత్స
- వదిలేస్తే క్యాన్సర్‌గా మారే ప్రమాదం




**అనంతపురం,డిసెంబర్ 13 నవభూమి** గాల్ బ్లాడర్‌లో రాళ్లు ఏర్పడి అవి కాలేయం వరకు వెళ్లిపోయిన రైతుకు అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రి వైద్యులు సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ ఎన్. మహమ్మద్ షాహిద్ తెలిపారు."తాడిపత్రి ప్రాంతానికి చెందిన 50 ఏళ్ల రైతుకు గతంలో 12 సంవత్సరాల క్రితం బైల్ డక్ట్‌లో రాళ్లు ఏర్పడడంతో దానికి ఒక స్టంట్ వేసి, చిన్నపేగు సన్నబడిపోవడంతో దాన్ని బైపాస్ చేస్తూ శస్త్రచికిత్సలు చేశారు. రెండు నెలల నుంచి మళ్లీ ఆయనకు జ్వరం, కడుపు నొప్పి, కామెర్లు లాంటి లక్షణాలు ఉండడంతో కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ ఆయనకు అన్నిరకాల వైద్య పరీక్షలు చేయగా, కాలేయంలో చాలా రాళ్లు ఏర్పడినట్లు గుర్తించాం. సాధారణంగా కిడ్నీలు, గాల్ బ్లాడర్‌లో రాళ్లు వస్తాయి గానీ, కాలేయంలో ఉండడం చాలా అరుదు. అయితే, ఆయన బైల్ డక్ట్‌లో రాళ్లు ఏర్పడి, అవి క్రమంగా కాలేయంలోకి వెళ్లిపోయినట్లు గుర్తించాం. దాంతోపాటు చిన్నపేగు బాగా సన్నబడిపోయింది.దాంతో అతడికి రెండు రకాల శస్త్రచికిత్సలు చేశాం. ముందుగా కాలేయంలోని రాళ్లు అన్నింటినీ తొలగించడం, ఆ తర్వాత సన్నబడిన పేగును బైపాస్ చేసి దాన్ని కూడా సరిచేశాం. దీనంతటికీ మొత్తం 6 గంటలు పట్టింది. శస్త్రచికిత్సలు చేసిన పది రోజుల తర్వాత అతడికి ఎలాంటి సమస్యలు లేకపోవడంతో డిశ్చార్జి చేశాం. వారం రోజుల తర్వాత సమీక్షకు వచ్చినప్పుడు కూడా అతడికి నొప్పి, జ్వరం కూడా ఏమీ లేవని నిర్ధారించుకున్నాం. ఇది చాలా సమస్యాత్మకమైన, సంక్లిష్టమైన కేసు. ఇలా బైల్ డక్ట్‌లో గానీ, కాలేయంలో గానీ రాళ్లు ఏర్పడినప్పుడు వాటిని చికిత్స చేయకుండా అలాగే వదిలేస్తే చివరకు క్యాన్సర్‌కు కూడా అవి దారితీసే ప్రమాదం ఉంటుంది. కాలేయంలో రాళ్లు ఏర్పడడం అనే సమస్య తొలిసారిగా 1930లో హాంకాంగ్‌లో బయటపడింది. అది తూర్పు, ఆగ్నేయాసియా దేశాల్లో ఎక్కువగా ఉంటుంది. దాదాపు 30% మంది ప్రజల్లో ఈ సమస్య ఉంటుంది. ఆసియా దేశాలకు వచ్చేసరికి తైవాన్‌లో ఇలా కాలేయంలో రాళ్లు ఏర్పడుతున్నట్లు కేసులు ఎక్కువగా వస్తున్నాయి. ఇది ఏర్పడడానికి పారాసైటిక్ ఇన్ఫెక్షన్లు కారణం కావచ్చు.కిమ్స్ సవీరా ఆస్పత్రిలో అన్నిరకాల కాలేయ శస్త్రచికిత్సలు, గ్యాస్ట్రో ఇంటెస్టినల్ క్యాన్సర్ శస్త్రచికిత్సలు కూడా వీలైనంత తక్కువ ఖర్చుతోనే చేస్తాం. ఇంఉదకు అవసరమైన అన్నిరకాల అత్యాధునిక సదుపాయాలు ఆస్పత్రిలో ఉన్నాయి" అని డాక్టర్ ఎన్. మహమ్మద్ షాహిద్ తెలిపారు.

## పివికెకె ఐటి డిప్లొమా కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే - 2024




**అనంతపురం డిసెంబర్ 13 నవభూమి** నగరంలోనిరుద్రంపేట వద్ద గల పివికెకెఐటి డిప్లొమా కళాశాలలో రెండవ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా ప్రెసెర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా శ్రీ పల్లె వెంకట కృష్ణకిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదిగా డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తల్లి తండ్రులు ఉపాధ్యాయులు స్వాతంత్ర అమరవీరులు వీరే మన నిజమైన హీరోలు ఏ రంగంలో అయినా ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే కష్టపడే గుణాన్ని అలవరచుకోవాలని. విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలంటే సంకల్ప బలం తో పాటు అంకిత భావాన్ని మరియు స్వయం నియంత్రణను అలవరచుకోవాలని తెలియచేసారు. శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా పల్లె వెంకట కృష్ణకిషోర్ మాట్లాడుతూ పిల్లల క్రమశిక్షణ నైపుణ్యాలను అబిన%శీ%దించారు. విద్యార్తుల యొక్క అభివృద్ధికి మేము ఎల్లప్పుడు కృషి చేస్తాం విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకోవాలని దానికి తగినట్లుగా విద్యార్థులు భావవ్యక్తీకరణను అలవరుచుకోవాలని, మానసిక నైపుణ్యాన్ని పెంపొదించుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా.జి.యన్.యస్ వైభవ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడు పాజిటివ్ దృక్పథము కలిగి ఉండాలని, ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవటం అలవరచుకోవాలని తెలిపారు. విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని అలాగే పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడంతో పాటు, వారి యొక్క తల్లిదండులను సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలోవిద్యార్థులసాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధి కె. శ్రీకాంత్ రెడ్డి పివికేకే ఐటీ కళాశాల ప్రిన్సిపల్ డా. బండి రమేష్ బాబు , పివికేకే ఐటి కళాశాల వైస్ ప్రిన్సిపల్గా. దీప్తి జోర్దన్ పివికేకే ఐటి కళాశాల ఏ ఓ డా. మనోహర రెడ్డి డిప్లొమా అన్ని విభాగాదిపతులు , అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సాగునీటి ఎన్నికలు పక్కగా నిర్వహించాలి

**దెందులూరు డిసెంబర్ 13 నవభూమి** దెందులూరు మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలను చక్కగా నిర్వహించాలని ఇలాంటి వివాదాలు సమస్యలు లేకుండా నిర్వహించాల్సిన అవసరం ఉందని దెందులూరు తాసిల్దార్ బత్తుల సుమతి అన్నారు.శుక్రవారం దెందులూరు తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది మరియు గ్రామ రెవెన్యూ అధికారులు లతో రేపటి నీటి సంఘం ఎన్నికల నిర్వహనకు సంబంధించి సమావేశం ఏర్పటు చేసి తగు సూచనలు సలహాలు ఇవ్వ డమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు



# సౌరశక్తిని సద్వినియోగం చేసుకుందాం

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**దెందులూరు.డిసెంబరు 13 నవభూమి** దెందులూరు నియోజకవర్గంలో పెదవేగి మండలం దుగ్గిరాలలో "పీఎం సూర్య ఘర్ యోజన" పథకంపై గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, కూటమి నాయకులు, గ్రామస్తులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా రోజు రోజుకి అంతరించి పోతున్న ఇంధన వనరులకు ప్రత్యామ్నాయం చేస్తూ భావితరాలకు మెరుగైన సహజ వనరులను, కాలుష్య రహిత సమాజాన్ని అందించటంలో ప్రతి ఒక్కరూ సామాజిక భాధ్యతగా భావించి చొరవ చూపాలని, సౌరశక్తిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అందుకు పిఎం సూర్య ఘర్ యోజన పథకం ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగంగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దుగ్గిరాల గ్రామంలో శుక్రవారం ఉదయం విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అవగాహన సదస్సులో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌర శక్తిని వినియోగించుకుని విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా కలిగే లాభాలను, పీఎం సూర్య గర్ పథకం ద్వారా లభించే సబ్సిడీ, లోన్ తదితర లబ్దిని విద్యుత్ శాఖ అధికారులు గ్రామస్తులకు వివరించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో పీఎం సూర్య గర్ యోజన పథకాన్ని అమలు చేయడానికి మొదటగా దుగ్గిరాల గ్రామపంచాయతీని మోడల్ విలేజ్ గా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో దుగ్గిరాల గ్రామాన్ని నూరు శాతం సౌరశక్తిని వినియోగించుకునే గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

అదేవిధంగా వినియోగదారులకు అమర్చే సౌర పలకలను వాటికి సంబంధించిన విభాగాలను పూర్తి సమర్ధతతో కలిగిన పరికరాలను వినియోగించేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా మరమ్మత్తుల విషయంలో కూడా ఎప్పటికప్పుడు సాంకేతిక సిబ్బంది గ్రామస్తులకి అందుబాటులో ఉండే విధంగా కూడా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. గ్రామంలో నూరు శాతం సౌర విద్యుద్దీకరణ జరగడం ద్వారా దుగ్గిరాల గ్రామపంచాయతీకి కేంద్ర ప్రభుత్వం నుంచి కోటి రూపాయల ప్రోత్సాహక నగదు లభిస్తుందని తద్వారా గ్రామపంచాయతీని మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి అవకాశం ఉంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గ్రామస్తులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ పి .సాల్మన్ రాజు, %ణజు% కే.ఏం.అంబేద్కర్, పెదవేగి %ాణజు% కృష్ణరాజు, ఇన్చార్జి %ాజు% రాంబాబు, ఎండిఓ శ్రీనివాస్, ఎమ్మార్వో భ్రమరాంబా, గ్రామ సర్పంచ్ గుంజా క్రీస్తుమని, పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధ, బ్యాంకు అధికారి హనుమంత్ రాజు సహా పలువురు కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఉప్పు గూడెం చల్లపల్లి రెవెన్యూ సదస్సులు



**దెందులూరు డిసెంబర్ 13 నవభూమి** భూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గ్రామ రెవెన్యూ సంస్థలు నిర్వహిస్తున్నామని దెందులూరు తాసిల్దార్ బత్తుల సుమతి అన్నారు. శుక్రవారం దెందులూరు మండలం సోమవరపుపాడు పంచాయతీలోని రెవెన్యు సదస్సులలో భాగంగా దెందులూరు మండలం, చల్లపల్లి మరియు ఉప్పుగూడెం గ్రామములో జరిగిన సదస్సులో తహశీల్దార్ సుమతి ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను తీసుకున్నారు

## జాప్యం లేకుండాజనన, మరణ ధ్రువపత్రాలు

### జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత



**అనంతపురం డిసెంబర్ 13 నవభూమి** అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో జనన, మరణ ధ్రువపత్రాల జారీలో జాప్యం లేకుండా తక్షణం జారీ చేసేలా చర్యలు తీసుకున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్కే.ఎస్.ఎస్.వెంకటేశ్వరరావు, ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత.జి. తెలిపారు.లి పెద్దాస్పత్రిలోని మెడికల్ రికార్డుల విభాగానికి కొత్తగా రెండు కంప్యూటర్లను కేటాయించి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనన, మరణాల నమోదు ప్రక్రియతో పాటు జనన, మరణ పత్రాలను త్వరితగతిన జారీ చేసేందుకు కొత్తగా రెండు కంప్యూటర్లను ప్రభుత్వ మంజూరు చేసిందని వివరించారు.జనన, మరణ నమోదు, ధ్రువపత్రాల జారీ, సవరణ వంటి ప్రక్రియలన్నీ ఇక సులువుగా, వేగవంతంగా కొనసాగనున్నట్లు ప్రకటించారు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలో వచ్చిన జనన ధ్రువీకరణ పత్రాలు మొత్తము 5005 కాగా, అందులో 4895 జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేసినట్లు తెలిపారు.పైన పేర్కొన్న మూడు నెలల్లో మరణ ధ్రువీకరణకు సంబంధించి 685 దరఖాస్తులు రాగా, అందులో 645 మంజూరు చేసినట్లు విచారించారు.

## హైయ్యర్ నగర్‌లో టీడీపీ సభ్యత్వ నమోదు

**బాపట్ల - నవభూమి :** పట్టణంలోని 32వ వర్డ్ హయ్యర్ నగర్‌లో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జ్ మందపాటి ఆంద్రేయ,పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి అడే వంశీ పర్యవేక్షణలో శుక్రవారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలు,అభిమానులు తప్పనిసరిగా టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు.సభ్యత్వ నమోదుతో కార్యకర్తకు,వారి కుటుంబానికి ఒక భరోసా లభిస్తుందని తెలిపారు.రూ.100 రూపాయలతో సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి సంక్షేమ పథకాలు అందడంతోపాటు రూ.5 లక్షల రూపాయల ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు.అందుచేత టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సభ్యత్వం నమోదు చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జాన్సన్,నాగరాజు,సంసోన్ పాల్గొన్నారు.



# అనంత రైతాంగాన్ని ఆదుకోండి

- జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మకు వైఎస్ఆర్‌సీపీ నేతల వినతి
- రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులందరికీ డ్రిప్, స్ప్రింక్లర్లు అందించాలి
- అనంతపురంలో భారీ ర్యాలీ నిర్వహించిన వైసీపీ శ్రేణులు
- పెట్టుబడి సాయంగా రూ.20 వేలు అందించాలి
- వరి, వేరుశనగ, మొక్కజొన్న, పత్తి తదితర పంట
- ఉత్పత్తులను మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

**అనంతపురం బ్యూరో డిసెంబర్ 13 : నవభూమి** "ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన అన్నదాతలకు నేడు అడుగడుగునా కష్టాలు వెంటాడుతున్నాయి. ఓ వైపు అతివృష్టి, అనావృష్టితో పంటలు దెబ్బతింటే.. మరో వైపు అరకొరగా చేతికొచ్చిన పంటను అమ్ముకుందామన్నా గిట్టుబాటు ధర లభించడం లేదు. జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. రాజస్థాన్‌లో ఉన్న జైసల్మేర్ తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదయ్యే ప్రాంతం అనంతపురం జిల్లా. నిత్యం కరువు కాటకాలతో ఇక్కడి రైతులు ఓ యుద్ధమే చేస్తున్న పరిస్థితి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగం సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. తక్షణం రైతాంగం సమస్యలను పరిష్కరించాలి" అని వైఎస్ఆర్‌సీపీ నేతలు డిమాండ్ చేశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో 'అన్నదాతలకు అండగా వైఎస్ఆర్‌సీపీ' నినాదంతో శుక్రవారం నగరంలో భారీ నిర్వహించారు. ముందుగా జెడ్పీ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అక్కడి నుంచి ర్యాలీ ప్రారంభించి సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ రోడ్డు, సంగమేష్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగించారు. జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, నియోజకవర్గాల సమన్వయకర్తలు విశ్వేశ్వరరెడ్డి, తలారి రంగయ్య, మెట్టు గోవిందరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజనేయులు, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మేయర్ వసీం ఇతర ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వచ్చారు. కలెక్టరేట్ వద్ద నేతలు ప్రసంగించాక జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మకు వినతిపత్రం అందజేశారు. అనంతపురం జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వినతిపత్రంలో ఏముందంటే.. అనంతపురం జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 3,46,741 హెకార్లు. ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమైన ఖరీఫ్ సీజన్ సెప్టెంబర్ మాసంతో ముగియగా 3,20,071 హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. ప్రధాన పంట వేరుశనగ సాధారణ సాగు 1,97,884 హెకార్లు ఉండగా ఈ ఏడాది కేవలం 1,11,922 హెక్టార్లలో (57 శాతం) మాత్రమే సాగు చేశారు. జూన్, ఆగస్టు మాసాల్లో అధిక వర్షపాతం.. జూలై, సెప్టెంబర్‌లో తక్కువ వర్షపాతం నమోదైంది. మొత్తంగా ఖరీఫ్ సీజన్‌లో 34.9 శాతం అధిక వర్షపాతం నమోదు కావడంతో పంటలన్నీ దెబ్బతిన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు తోడుగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించింది. ఉష్ణోగ్రతలు, వర్షపాతం, వాతావరణ పరిస్థితి, పంటల సాగు విస్తీర్ణం, పంట కోత ప్రయోగాలు, వాటి దిగుబడులు దాదాపు జిల్లాలోని 31 మండలాల్లోనూ అటుఇటుగా ఉన్నా కేవలం 7 మండలాలను మాత్రమే కరువు జాబితాలో చేర్చింది. ప్రకటించిన కరువు మండలాల్లోనూ రైతులకు న్యాయం జరగని పరిస్థితి. చివరకు ఖరీఫ్‌లో దెబ్బతిన్న పంటలకు అందించే ఇన్‌పుట్ సబ్సిడీ పరిహారాన్ని పరిహాసంగా మార్చారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను అంచనా వేయకుండా అరకొరగా నష్టం అంచనాలు వేశారు.రబీ సీజన్‌లోనూ రైతాంగం ఇబ్బందులు పడుతున్నారు. అనంతపురం జిల్లాలో 1.18 లక్షల హెక్టార్లలో పంటలు సాగులోకి రావచ్చని అధికారులు అంచనా వేశారు. రబీలో ప్రధాన పంట కింద పప్పుశనగ 72,909 హెక్టార్లలో సాగులోకి వస్తాయని అంచనా వేసినా ఇప్పటి వరకు 58 వేల హెక్టార్లలో మాత్రమే సాగయ్యింది. ఇదే సమయంలో పప్పుశనగ రాయితీలో రాష్ట్ర ప్రభుత్వం కోత విధించింది. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో 40 శాతం సబ్సిడీతో పప్పుశనగ అందిస్తే ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో 25 శాతానికి పరిమితం చేశారు.ఖరీఫ్‌లో సాగు చేసిన పంటల్లో ఇప్పటికే వరి, మొక్కజొన్న, కందులు, వేరుశనగ, పత్తి, ఆముదం పంటలు చేతికొచ్చాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్భాటంగా మద్దతు ధర ప్రకటించినా జిల్లాలో పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దీంతో దళారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులు పంటలు వేసుకునే సమయంలోనే 'వైఎస్ఆర్ రైతు భరోసా' పథకం కింద పెట్టుబడి సాయంగా ఏటా రూ.13500 అందజేశాం. ఇలా 2019 నుంచి 2023 వరకు ఐదేళ్ల కాలంలో అనంతపురం జిల్లా రైతాంగానికి ఏకంగా రూ.1900 కోట్లు పెట్టుబడి సాయంగా అందింది. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఏటా రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రూ.20 వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ సీజన్ కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా రైతులకు పెట్టుబడి సాయం అందించకపోవడం దారుణం.వర్షాభావ పరిస్థితులు నెలకొన్న అనంతపురం జిల్లాలో నీటి వనరులను తగిన రీతిలో వాడుకోవాలంటే సూక్ష్మ సాగు పద్ధతులు అవలంభించాలి. ఇందుకోసం రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు అందించాల్సిన అవసరం ఉంది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 41 వేల మంది రైతులు 57 వేల హెక్టార్లకు సబ్సిడీతో బిందు, తుంపర పరికరాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 42,100 హెక్టార్ల లక్ష్యం పెట్టుకున్నా ఇప్పటి వరకు 2,500 హెక్టార్లకు మించి పరికరాలు అందించలేదు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులపై ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వమే నోటిఫైడ్ పంటలకు 'డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా' పథకం కింద బీమా రక్షణ కల్పించింది. ఒక సీజన్‌లో జరిగిన పంట నష్టానికి మరుసటి ఏడాది అదే సీజన్ ప్రారంభంలోనే క్రమం తప్పకుండా పరిహారం అందించింది. కానీ నేడు కూటమి ప్రభుత్వం 'ఉచిత పంటల బీమా'కు మంగళం పాడింది. రైతుల నుంచి ప్రీమియం కట్టించుకుంటూ భారం మోపుతోంది. అదేవిధంగా ఖరీఫ్ 2023%-%24 సీజన్‌కు సంబంధించి ఉచిత పంటల బీమా ప్రీమియంను కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు చెల్లించలేదు.విత్తనం నుంచి విక్రయం వరకు అన్నదాతలకు అండగా నిలవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా రైతాంగాన్ని మోసం చేసింది. ప్రతి అడుగులోనూ రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకు 'అన్నదాతకు అండగా వైఎస్ఆర్‌సీపీ' కార్యక్రమాన్ని నిర్వహించాం. రైతులకు నష్టం చేకూర్చే విధానాలను ప్రభుత్వం వీడి తక్షణం ఆదుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోరుతోంది" అని పేర్కొన్నారు.



# జర్నలిస్టులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

## నెల్లూరు ఏపీయూడబ్ల్యూజే నాయకుల డిమాండ్




**నెల్లూరు,డిసెంబర్ 13,(నవభూమి)::**పులివెందుల నియోజకవర్గం వేముల మండలంలో నీటి సంఘాల ఎన్నికల సందర్భంగా కవరేజ్ కి వెళ్ళిన సాక్షి టీవీ కరస్పాండెంట్ శ్రీనివాసులు,కెమెరామెన్ రాము,సాక్షి దినపత్రిక రిపోర్టర్ రాజారెడ్డిలపై మూక ఉమ్మడిగా దాడి చేసి గాయపరచడం దుర్మార్గమని నెల్లూరు ఏపీయూడబ్ల్యూజే నాయకులు అన్నారు.శుక్రవారం ఈ సంఘటనకు నిరసనగా గాంధీ బొమ్మ వద్ద జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియాపై దాడి చేయడం ఫ్యాషన్ గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కక్షలు రాజకీయంగా చూసుకోవాలి కానీ జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసిన వారిపై హత్యాయత్నం కింద కేసులను రిజిస్ట్రేషన్ చేయాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు.ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులపై దాడులు కొనసాగుతున్నాయని ఇది మంచి పద్ధతి కాదన్నారు.జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యపై దాడిగా గుర్తించాలన్నారు. ప్రపంచంలో ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తుంది జర్నలిజం అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఈ సంఘటనపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఐజేయు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు,టి రమేష్ బాబు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి మస్తాన్ రెడ్డి, సామ్నా జిల్లా కార్యదర్శి జి హనుకు,పాల్గొన్నారు

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**బాపట్ల –నవ భూమి :** పట్టణంలోని 132 కెవి ఉప కేంద్రంలో సంవత్సరం వారి మరమ్మతులు కారణంగా శనివారం విద్యుత్ సరఫరాని ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు బాపట్ల పట్టణం,గ్రామీణ ప్రాంతం అదే విధంగా కర్లపాలెం మండలంలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు బాపట్ల సబ్ డివిజన్ డి.ఈ.ఈ టి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.కావున వినియోగదారులు గమనించి సహకరించ వలసిందిగా కోరారు.

# మీడియా స్వేచ్ఛను హరించడం దారుణం

**బాపట్ల –నవభూమి** మీడియా స్వేచ్ఛను హరించడం దారుణమని బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కాగిత ప్రశాంత్ రాజు తెలిపారు. వైఎస్సార్ కడప జిల్లా, వేముల వద్ద శుక్రవారం జరిగిన సాగునీటి సంఘం ఎన్నికల వార్తను కవరేజ్కు వెళ్ళిన సాక్షి మీడియా ప్రతినిధులపై దాడిచేయటం హేయమైన చర్య అన్నారు. ప్రశాంత్ మాట్లాడుతూ మీడియా ప్రతినిధులపై అక్కడి టిడిపి నాయకులు దాడులకు పాల్పడి గాయపరచడం బాధాకరమన్నారు. విధుల నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు చేయడాన్ని జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి దాడులు పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటనపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇలాంటి దాడులను ప్రోత్సహించకూడదన్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరించి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. దాడికి పాల్పడ్డ వ్యక్తులపై హత్యాయత్నం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తీసుకోవాలన్నారు. అనంతరం తహశీల్దార్ సలీమాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జర్నలిస్టు ఉప్పాల శ్రీనివాసరావు, మురికిపూడి అంజయ్య, అంగిరేకుల కోటేశ్వరరావు, బొద్దుకూరి ధనరాజు, దాసు, వీరేను, సుభానీ, శివ,రాము,రాజు పాల్గొన్నారు.




## జగన్ హయాంలో ఏపీని రైతుల

# ఆత్మహత్యల ప్రదేశ్‌గా మార్చారు

- వైసిపి ధర్నాపై మండిపడ్డ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- చంద్రబాబుది రైతు రాజ్యం





**అనంతపురం డిసెంబర్ 23 నవభూమి** రైతుల సంక్షేమం గురించి మాట్లాడే అర్హత వైసిపి నేతలకు లేదని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు మండిపడ్డారు. వైసిపి పార్టీ కలెక్టరేట్ వద్ద శుక్రవారం నిర్వహించిన అన్నదాతకు అండగా కార్యక్రమం పూర్తిగా అట్టర్ ప్లాప్ అయిందని వారు విమర్శించారు. శుక్రవారం వారు ఈ సందర్భంగా వైసిపి నేతలు చేపట్టిన ధర్నా పై తీవ్రంగా మండిపడ్డారు. వైసిపి పాలనలో రైతుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేశారనీ మండిపడ్డారు. జగన్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఒక్క డ్రిప్ , స్ప్రింకర్స్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో పోలవరాన్ని పూర్తిగా సర్వనాశనం చేశారు .అమరావతి రైతులను జైలుకు పంపిన చరిత్ర అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కే దక్కుతుందన్నారు. 2014 లో టీడీపీ హయంలో రాష్ట్రంలో రూ.2600 కోట్లు రైతులకు ఇన్సూరెన్స్ వస్తే ఒక్క అనంతపురం ఉమ్మడి జిల్లాకే రూ.1650 వచ్చిన విషయాన్ని వైసిపి నేతలు తెలుసుకోవాలన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1200 కోట్లు కేంద్రం నుంచి ఇన్సూరెన్స్ వస్తే దాన్ని తుంగలో తొక్కిన చరిత్ర వైసీపీ ది కాదా అని ప్రశ్నించారు. రైతుల సంక్షేమం కోసం పాటుపడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. జగన్ పాలనలో ఏ రైతుకు ఇన్సూరెన్స్ పంట నష్టపరిహారం ఇచ్చిన చరిత్ర ఏమైనా ఉందా అని నిలదీశారు. 2024 లో అధికారంలోకి రాగానే టీడీపీ కూటమి ప్రభుత్వం రూ.3000 ల ఫించన్ రూ 4000 లకు పెంచి సుమారు 65 లక్షల కుటుంబాలకు ఒకే రోజులో పంపిణీ చేశారని గుర్తు చేశారు.అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 13 వేల గ్రామాల్లో రూ.4500 కోట్లతో సిసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు. మీ హయాంలో చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలని సవాల్ విసిరారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఉద్యోగస్తులకు ప్రతినెల కనీసం జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉన్నారని,రైతులకు మూరెడు డ్రిప్ ఇవ్వలేని మీరు రైతుల గురించి మాట్లాడటం సిగ్గుగా ఉందన్నారు. పసి ప్రభుత్వ హయాంలో కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోవడంలో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఈ ఐదు మాసాలలోని పోలవరం నిర్మాణానికి సుమారు 15 వేల కోట్లు అమరావతి నిర్మాణానికి 12,000 కోట్లకు పైగా నిధులు మంజూరు అయ్యేలా చరోచూపారని పేర్కొన్నారు రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని వారు తెలిపారు.

## రాజకీయాలకు అతీతంగా నేడు


# సాగునీటి సంఘాల ఎన్నికలు జరగాలి

**అనంతపురం డిసెంబర్ 13 నవభూమి** పుట్టపర్తి నియోజకవర్గంలో ఈనెల 14నుంచి జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరగాలని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు సూచించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని కూటమి పార్టీ నాయకులతో శుక్రవారం సమావేశమై ఎన్నికలకు సంబంధించిన అంశాలపై వారితో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చర్చించారు..పుట్టపర్తి నియోజకవర్గంలో 15 చెరువుల పరిధిలో సాగునీటి సంఘాల ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఇందులో అన్నిచోట్లా ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలన్నారు. ఈ ఎన్నికలు గ్రామాల్లో రాజకీయ కక్షలను తావు లేకుండా గ్రామస్థులంతా ఐక్యంగా చర్చించుకుని ఏకగ్రీవం చేసుకునేలా చూడాలన్నారు. ఈ ఎన్నికలకు బలం లేకున్నా అనవసరంగా పోటీ చేసి.. గ్రామాల్లో అలజడులు సృష్టించవద్దన్నారు. రైతుల అభివృద్ధికి ఈ సాగునీటి ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. పార్టీలకతీతంగా ఆయకట్టు రైతులు కలసి కట్టుగా ఐక్యంగా ఈ ఎన్నికల్లో ఏకగ్రీవం అయ్యేలా మాట్లా డుకోవాలని వర్గాలు లేకుండా రైతులు ఈ విషయంలో ఆలోచించుకోవాలన్నారు. నియోజకవర్గంలో పుట్టపర్తి మండలంలోని వెంగళమ్మచెరువు ,జగరాజుపల్లి , బీడుపల్లి ,ఎనుములపల్లి లోని చెరువులకు బుక్కపట్నం మండలంలోని బుక్కపట్నం చెరువు , అగ్రహారం ,మారాల ,గూనిపల్లి చెరువులకు , కొత్తచెరువు మండలంలోని కే లోచర్ల ,మైల సముద్రం, విరుపాక్షి ట్యాంక్ చెరువులకు , నల్లమాడ మండలంలోని రెడ్డిపల్లి ,చారుపల్లిలోని మాధవరాయుని చెరువ ఓడి చెరువు మండలంలోని ఓడి చెరువు ,చౌడేపల్లి చెరువులకు ఈ ఎన్నికలు జరుగుతాయనీ అన్నారు. ముఖ్యంగా సాగునీటి వనరుల అభివృద్ధి కి చిత్త శుద్ధితో ఎవరైతే కృషి చేస్తారో వారినే ఈ ఎన్నికల్లో ఎన్నుకోవాలనీ సూచించారు. ఎక్కడా రాజకీయాలకు తావు లేకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు.



## ఇసుక మాఫియాకు తల వంచిన రెవెన్యూ యంత్రాంగం





**మాడుగుల డిసెంబర్ 13 నవభూమి** మండలం లోని మారేపల్లి గ్రామం లో గురువారం రాత్రి ఇసుక రవాణ చేస్తుండగా పట్టుకున్న ట్రాక్టర్ అక్కడ తప్పించు కోని దేవరాపల్లి స్టేట్ బ్యాంక్ రోడ్డు లో ఇసుక అన్ లోడింగ్ చేసి , విఆర్ఎ పై దాడి చేసి ట్రాక్టర్ ను పట్టుకు పోయినట్లు మారేపల్లి విఆర్వో శుక్రవారం ఇచ్చిన పిర్యాదు ను రెవెన్యూ ఉన్నతాధికారులు చెత్త బుట్టలో వేసేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకన్న పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెనుగు పూడి లో అక్రమ ఇసుక రవాణాపై సిపిఎం ఆందోళన పలితంగా గురువారం రాత్రి మారేపల్లి విఆర్వో ఇసుక ట్రాక్టర్ ను పట్టుకోవడానికి ప్రయత్నం చేయగా తప్పించు కొని ఇసుక అన్ లోడ్ చేసి విఆర్ఎ పై దాడి చేసి ట్రాక్టర్ పట్టుకు పోయినట్లు తహశీల్దార్ కు విఆర్వో ఇచ్చిన పిర్యాదు ను చెత్త బుట్టలో వేసి తహశీల్దార్ చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఇసుక మాఫియా పోలీసు, రెవెన్యూ అధికారులకు ప్రతి నెల వేలాది రూపాయలు ముడుపులు ఇచ్చి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు వచ్చిన ఆడియో రికార్డు నిజమేనని, దీన్ని బట్టి అర్థమౌతుందని తెలిపారు. ఉచిత ఇసుక నిభందనలు ప్రక్కన పెట్టి మండలం లోని రోజు వంద ట్రాక్టర్లు పైబడి ఇసుక తరలించుకు పోతున్నారని తెలిపారు. అదికారు లకు మామ్ముళ్ళు పరమావధిగా ఉద్యోగాలు వెలగబెడుతున్నారని తెలిపారు. ఇప్పటికే శారదా నదిని గుళ్ళ చేసేస్తున్నారని తెలిపారు. ఉచిత ఇసుక నిభందనలు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు వద్ద బోర్డు లు పెట్టాలని డిమాండ్ చేసారు. విఆర్వో పై దాడి చేసి ట్రాక్టర్ ను పట్టుకు పోయినట్లు పిర్యాదు చేసిన రెవెన్యూ ఉన్నతాధికారులు పట్టి పట్టనట్టు వ్యహరించిన తీరు, అదికారులకు ఏ స్థాయిలో ముడుపులు అందుతున్నాయో ప్రజలు అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. ఇటువంటి అదికారులు వలన ప్రభుత్వానికి పూర్తిగా చెడ్డ పేరు తప్పదని తెలిపారు. ఇటువంటి పనులు వలన ఇసుక మాఫియా మరింతగా బరితెగింపుకు పూనుకుంటున్నా రని క్రింది స్థాయి ఉద్యోగులకు రక్షణ కరువై పోతుందని తెలిపారు. దీనిపై సోమవారం జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని వెంకన్న స్పష్టం చేశారు.

## స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రతిజ్ఞ



**బాపట్ల - నవభూమి:** స్వర్ణాంధ్ర 2047 విజన్ లో మేమంతా భాగస్వాములవుతామని జిల్లా అధికారులంతా ప్రతిజ్ఞ చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ప్రారంభ కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ లో ప్రత్యక్ష ప్రసారం అయ్యేలా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ శుక్రవారం ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన డాక్యుమెంటరీ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయగా జిల్లా అధికారులంతా తిలకించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో మేమంతా చిత్తశుద్ధితో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

### రైతులకు అండగా బాపట్ల జిల్లాలో

# వైయస్ఆర్‌సీపీ నేతల పోరుబాట

**బాపట్ల - నవభూమి :** అన్నదాత రైతులకు అండగా జిల్లాలో రైతుల సమస్యలు పరిష్కరించాలని వైయస్ఆర్‌సీపీ నేతలు పోరుబాట పట్టారు. బాపట్ల పట్టణంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు రైతులతో ర్యాలీగా వెళ్లి జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశామని వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున పేర్కొన్నారు. అన్నదాతలకి పెట్టుబడి సాయం ఇవ్వడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేరుగు నాగార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రైతులకు మోస పూరిత మాటలు చెప్తూ రైతులను మోసం చేస్తుందన్నారు. అన్నదాతలకు వైసీపీ అండగా నిలుస్తుందని జిల్లా అధ్యక్షులు నాగార్జున తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుకు ఇచ్చిన పెట్టుబడి సాయం రూ.20 వేలు హామీ వెంటనే అమలు చేయాలని, రైతన్నలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వ తీరుపై మాజీ ఎమ్మెల్యే కోనా రఘుపతి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని పేద మధ్య తరగతి ప్రజలు అందరిని మోసం చేసిందన్నారు. ఆరు పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీలన్నీ మరిచిందన్నారు. రైతులకు హామీ ఇచ్చిన అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సాయం పథకాలను ప్రభుత్వ అధికారులకు వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటికి పట్టించుకోలేదన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు అన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే వాళ్ళు లేక నానా ఇబ్బందులు పడ్డారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ కాలంలో రైతులు సుభిక్షంగా ఉన్నారన్నారు. ప్రభుత్వమే రైతుల పంటకు ఇన్సూరెన్స్ చేయించిందన్నారు. రైతు భరోసా కింద ఏడాదికి రూ. 13 వేల 500 సాయం అందించిందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతులకు ఇచ్చిన ఘనత జగన్ ప్రభుత్వం దే అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్నా నేడు ఆపరిస్థితి లేదన్నారు. వరి సాగు చేసిన రైతులు ఎకరాకు రూ. 15 వేలు పైనే నష్టపోతున్నారన్నారు. పంట ఇన్సూరెన్స్ రైతులే కట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. రైతులకి అండగా వైఎస్ఆర్సీపీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జి వర్యులు పాన్యం చిన్న హనిమి రెడ్డి, రేపల్లె నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జి వర్యులు ఈవూరు గణేష్, వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జి వర్యులు వరికూటి అశోక్ బాబు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.








### అభివృద్ధి కార్యక్రమాలకు

# భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు-నవభూమి** ప్రతి ఇంట్లో పండుగలగా జరుపుకునే ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డిచేశారు. చేమార్కెట్ యార్డ్ రోడ్డు నుండి కర్నూలు బైపాస్ రోడ్డు వరకు రూ .2 కోట్లతో రహదారుల నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే రహదారుల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ టీడీపి హయాంలో వేసిన రోడ్లే ఇంతవరకు వేయలేదని, వైసిపి ఒక్క గుంత కూడా పూడ్చిన దాఖలాలు లేవన్నారు. ఎమ్మిగనూరు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని, సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎమ్మినూరు పట్టణాన్ని పెళ్లికూతురు లాగా ఏర్పాట్లు చేసేందుకు నాంది పలికామన్నారు. రాష్ట్రంలో ఆదర్శ మున్సిపల్ గా నిలబెడతామని, పట్టణ ప్రజలకు 24 గంటల పాటు తాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. టెక్స్ టైల్ పార్క్ వైసిపి ప్రభుత్వంలో వెనక్కి వెళ్లిన దాన్ని మళ్లీ తీసుకొచ్చామని తెలిపారు. అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులో వైసిపి హయాంలో జరిగిన భూముల కబ్జా, దోపిడి , ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటే రాష్ట్ర ప్రజలు దాన్ని తిరస్కరించి 151 సీట్ల నుండి 11 సీట్లతో ప్రజలు ఇంట్లో కూర్చోబెటారన్నారు. రీ సర్వే పేరిట రైతులకు, ప్రజలకు గట్ల పంచాయతీ తెచ్చిపెట్టిందని, కూటమి ప్రభుత్వం వైసిపి చేసిన తప్పిదాలను సరిదిద్దుతున్నామని తెలిపారు. నా తండ్రి మాజీ మంత్రి బీబీ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన గురు రాఘవేంద్ర ప్రాజెక్టు లో దొంగలు మోటర్లు ఎత్తుకెళ్లితే ఐదేళ్లగా వైసిపి అసలు పట్టించుకోలేదన్నారు. తాను 2 వేల కోట్లు ఆర్డీఎస్ ప్రాజెక్టును తీసుకొస్తే రివర్స్ టెండర్ పేరుతో వైసీపీ నాశనం చేసిందని మండిపడ్డారు. 2047 విజన్ తో సీఎం చంద్రబాబు నాయుడు ముందుకెళ్తున్నారని తెలిపారు. జెమిలి అయినా ఏ ఎన్నికలైన వచ్చిన వైసీపీకి ప్రజలు నమ్మే స్థితులు లేరని, జీవితకాలం ప్రతిపక్షంలోనే వైసీపీ ఉంటుందన్నారు. 2014 -19లో 22 వేల మిలియన్ల లోటు ఉన్నటువంటి రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, 2019- 24 లో వైసిపి 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలను నడ్డి విరిచిందన్నారు. వైసీపీ చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలోకి తీసుకొచ్చి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, టిడిపి నాయకులు బందే నవాజ్ ,కౌన్సిలర్లు రంగస్వామి గౌడ్, ఇన్ఛార్జ్ లు మధు బాబు ,తదితరులు పాల్గొన్నారు.





# కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష



**శాలిగౌరారం, డిసెంబర్ 12 :** తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు తుంగతుర్తి నియోజకవర్గంలోని శాలిగౌరారం, జాలోనిగూడెం, పావురాలగూడెం గ్రామాల నుంచి కాంగ్రెస్, బీజేపీకి చెందిన మాజీ ఉప సర్పంచ్ గోదల సురేశ్‌రెడ్డి, నిమ్మల సురేశ్‌గౌడ్, చీమల శంకర్‌తోపాటు పలువురు కార్యకర్తలు శాలిగౌరారం మండల కేంద్రంలో కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పాలకులు ప్రజలను విస్మరించి పదవుల కోసం వెంపర్లాడుతున్నారని విమర్శించారు. ఆయా పార్టీల విధానాలు నచ్చక బీఆర్‌ఎస్‌లో చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో అవకతవకలు

**సంస్థాన్ నారాయణపురం, నవభూమి** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో కేర్ టేకర్ ఉద్యోగ్యాన్ని అనర్హురాలికి కేటాయించారని బాధితులు గురువారం ఎంఈఓ కార్యాలయం ఎదుట ఆరు గంటలపాటు ధర్నా చేశారు. మండలంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో కేర్ టేకర్, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్ ఉద్యోగాలకు అక్టోబర్ 8న దరఖాస్తులు తీసుకున్నారు. అదే నెల 23న మెరిట్ ప్రాతిపదికన 1:3 పద్ధతిలో ఇంటర్వ్యూలకు పిలిచారు. కానీ, ఆ రోజు ఇంటర్వ్యూ నిర్వహించకుండా రెండ్రోజుల తర్వాత పిలుస్తామని చెప్పి అభ్యర్థులను ఎంఈఓ శ్రీనివాస్ పంపించారు. అప్పటి నుంచి అభ్యర్థులు ఆఫీసు చుట్టూ తిరుగుతుండగా, ఎంఈఓ మాత్రం పొంతలేని సమాధానాలతో నెట్టుకొచ్చారు. కాగా, అప్పటికే కేర్ టేకర్ ఉద్యోగానికి మెరిట్ లిస్ట్‌లో ఉన్న వారిని కాదని కనీసం ఇంటర్వ్యూకు కూడా హాజరుకాని అనర్హురాలికి ఉద్యోగం కేటాయించడం జరిగింది.ఆమెకు కేజీబీవీ ఎస్ఓ శివరంజిని గురువారం ఉదయం ఫోన్ చేసి ఉద్యోగంలో జాయిన్ అవ్వాలని చెప్పారు. మెరిట్ లిస్ట్‌లో మొదటి మూడు స్థానాల్లో ఉన్న అభ్యర్థులు విషయం తెలుసుకుని ఎంఈఓ కార్యాలయానికి చేరుకుని.. రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో మెరిట్ లిస్ట్‌లో ఉన్న వారిని కాదని అనర్హులకు ఉద్యోగం ఎలా కేటాయిస్తారని కన్నీటి పర్యంతమయ్యారు. తమకు న్యాయం జరిగే వరకు ఊరుకోబోమని కార్యాలయం ఎదుట కూర్చున్నారు. ప్రతిభ ఉన్నవారిని కాదని రాజకీయ ఒత్తిళ్లతో అనర్హులకు ఉద్యోగాలు ఇవ్వద్దని వేడుకున్నారు. ఈ విషయమై ఎంఈఓ శ్రీనివాస్‌ను నమస్తే తెలంగాణ వివరణ కోరగా.. కేర్ టేకర్ ఉద్యోగానికి గతంలో 1.3 ప్రకారం మెరిట్ లిస్టులో ఉన్నావారిని ఇంటర్వ్యూకు పిలిచిన మాట వాస్తవమేనన్నారు. కానీ, ఎంపిక తనకు తెలియకుండానే జరిగిందని, ఆర్డర్ కాపీ వచ్చిన విషయం కూడా తనకు తెలియదని పేర్కొనడం గమనార్హం.మాది నిరుపేద కుటుంబం. నాన్న చనిపోవడంతో అమ్మ కూలీ పనులు చేస్తూ చదివించింది. నేను చిన్నతనం నుంచి ప్రభుత్వ హాస్టళ్లలో ఉండే చదువుకున్నాను. బీఈడీ పూర్తి చేశాను. మోడల్ స్కూల్‌లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో కేర్ టేకర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న వారిలో మెరిట్ లిస్ట్‌లో ఫస్ట్ నా పేరే ఉంది. ఇంటర్వ్యూకు కూడా వెళ్లాను. ఇప్పుడు మెరిస్ట్ లిస్ట్‌లో లేనివారి వారికి ఉద్యోగం ఇవ్వడం అన్యాయం. నిరుద్యోగుల జీవితాలతో రాజకీయ నాయకులు ఆడుకోవద్దు.



## ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని

# ప్రాధాన్యత ప్రకారం సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రజల విజ్ఞప్తులమేరకు తక్షణమే స్పందించి..కాలనీ ప్రధానరహదారిని నిర్మించాలని ఆదేశించిన ఎమ్మెల్యే
- గుడ్లవల్లేరు మండలం చంద్రన్న కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే
- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము









**గుడ్లవల్లేరు-నవభూమి:** గుడివాడ నియోజకవర్గ పరిధిలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యత ప్రకారం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని.. ఒక్కరోజులో ఏళ్ల తరబడి తిష్ట వేసుకున్న సమస్యల పరిష్కరించడం సాధ్యం కాదని... ప్రజలు అర్థం చేసుకోవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మండలం చంద్రన్న కాలనీలో ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల విజ్ఞప్తుల మేరకు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తొలి విడతగా కాలనీలోని ప్రధాన రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తారని ప్రజలకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. సమస్యలు సావధానంగా విని... పరిష్కారానికి భరోసా కల్పించిన ఎమ్మెల్యే రాముకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం మరియు, అభివృద్ధి పనుల నిమిత్తం సీఎం చంద్రబాబును 13 సార్లు కలిసినట్లు వెల్లడించారు.రాష్ట్రం మొత్తం మీద సీఎం చంద్రబాబును ఇన్ని సార్లు కలిసిన ప్రజా ప్రతినిధిని తానే కావచ్చని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన గుడివాడ అభివృద్ధికి అవకాశం ఉన్న ప్రతి చోటికి వెళ్లి నిధులు సాధించుకు వస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ప్రజలకు తెలియజేశారు. గత ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్రం దారుణ స్థితిలో ఉందని.. పరిస్థితులన్నీ చక్కదిద్ది అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని తీసుకెళ్ళేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఒక్కరోజులో మార్పు సాధ్యం కాదని ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజల కూడా అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము అన్నారు. చంద్రన్న కాలనీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జనవరి నెలలో ప్రధాన రహదారి నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము ప్రకటించడంతో.... స్థానిక ప్రజలు చప్పట్లు కొడుతూ హార్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి,ఎంపీడీవో సారధి, తాసిల్దార్ లోకరాజ్, పిఆర్ఏఈ నాగేశ్వరరావు, పంచాయతీ ఈవో నరసింహారావు, మండల టిడిపి నాయకులు సాయన పుష్పావతి, వల్లభనేని వెంకట్రావు, వల్లభనేని సుబ్బారావు, చాపరాల రాజేశ్వరరావు, చాపరాల బాలాజీ, పళ్లెం నరసింహారావు, కొలా రాధాకృష్ణ, మురాల నరేష్, అట్లూరి దిలీప్, జంగం మోహన రావు, వల్లూరుపల్లి వెంకటేశ్వరరావు, వల్లభనేని రంగబాబు, నాగూర్,జనసేన నాయకులు పేర్ని జగన్, తోట చిన్నారి, పలువురు కూటమి పార్టీల నాయకులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం

# ఆదుకోవాలి:గిరిజన సంఘం డిమాండ్

**మాడుగుల డిసెంబర్ 13 నవభూమి** అనకాపల్లి జిల్లా వి.మాడుగుల మండలంలో తాటిపర్తి పంచాయతీ తాటిపర్తి గర్ల్స్ హాస్టల్లో గేటు వద్ద చనిపోయిన పాపతో శుక్రవారం ధర్నా చేపట్టారు. 9వ తరగతి చదువుతున్న అల్లూరి సీతారామరాజు జిల్లా అయినాడ పంచాయితీ చీమలపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి ముర్ల సత్యవతి అనారోగ్య కారణంగా మృతి చెందింది. ఇక్కడ ఉన్నటువంటి టీచర్స్ విద్యార్థిని కి బాగొలెదని తల్లిదండ్రులకు తెలియజేయక పోవడం వలన పాప చనిపోయిందని వార్డెన్ ను సస్పెండ్ చేయాలని తల్లితండ్రులు ఆవేదన. ప్రభుత్వం నుండి చనిపోయిన కుటుంబానికి 20 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని చనిపోయిన కుటుంబం లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట నరసింహామూర్తి తల్లిదండ్రులు స్థానిక కుటుంబా లతో కలిసి డిమాండ్ చేశారు.

